క్లుప్తంగా

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకుడు

కనగల్: భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం మహిళా భక్తులు భారీ సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అర్చనలు, అభిషేకాలు చేశారు. మహిళలు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నాగమణిరెడ్డి



నియామకపత్రం అందుకుంటున్న నాగమణి

నల్లగొండ : మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నల్లగొండకు చెందిన కందిమల్ల నాగమణిరెడ్డి ఎంపికయ్యారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునితారావు చేతుల మీదుగా మంగళవారం ఆమె హైదరాబాద్‌లో నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నాగమణిరెడ్డి మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

డివైడర్ తొలగించాలని డీఎస్పీకి వినతి

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని పానగల్ బైపాస్ 3వ వార్డు లెప్రసీ కాలనీ వద్ద ఉన్న డివైడర్‌ను తొలగించాలని కోరుతూ బీజేపీ నాయకులు మంగళవారం డీఎస్పీ శివరాంరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, పర్వతం శరత్, కొప్పు సంతోష్‌గౌడ్, స్రవంతి, శ్రవణ్, కమల్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

నల్లగొండ టూటౌన్: రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమర్ షరీఫ్ ఆధ్వర్యంలో నల్లగొండలోని బర్కత్‌పురాలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మౌలానాలు హకీం, మకీద్, బషీర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

పనుల పరిశీలన

తిప్పర్తి : మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఆర్‌అండ్‌బీ డీఈ గణేశ్ కాంట్రాక్టర్‌కు సూచించారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెయిన్ సెంటర్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఏఈలు గౌస్‌పాష, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

సామూహిక జన్మదిన వేడుకలు

నకిరేకల్ : పట్టణంలోని మూసీరోడ్డులో ఉన్న రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనంలో మార్చి నెలలో జన్మించిన రిటైర్డు ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సామూహికంగా కేక్ కట్ చేశారు. వారిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ శాలువాలతో సన్మానించారు. సంఘం అధ్యక్షుడు వంటల రామలింగం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కందాల పాపిరెడ్డి, బాదిని లింగయ్య, కందుల సోమయ్య, భిక్షం రెడ్డి, శివకోటి ఆంజనేయులు, పోతుల వెంకటనారాయణ పాల్గొన్నారు.



కేక్ తినిపిస్తున్న కాంగ్రెస్ నేత దైద రవీందర్

అందరికీ అందని తాగునీరు

- పైప్‌లైన్, నల్లాలు ఉన్నా ప్రయోజనం శూన్యం
- ప్రైవేట్ ప్లాంట్లను ఆశ్రయిస్తున్న జనం
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



గంధంవారిగూడెంలో వాటర్ ట్యాంక్

నల్లగొండ టూటౌన్ : ఇంటింటికీ తాగు నీరందిస్తామని పాలకులు చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి తప్ప ఆచరణలో అమలుకు నోచుకోవడంలేదు. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో కృష్ణా జలాలు అందించడానికి పైప్‌లైన్ వేయడంతో పాటు ఇంటింటికీ నల్లా కనెక్షన్లు కూడా ఇచ్చారు. అయితే పైప్‌లైన్ వేసిన ప్రాంతాల్లో కూడా కొన్నిచోట్ల నీరందక ప్రజలు ప్రైవేట్ వాటర్ ప్లాంట్లను ఆశ్రయించాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలోనే మిషన్ భగీరథ పథకం ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎవరు పట్టించుకుంటారనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ విషయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నీలగిరి మున్సిపాలిటీలో విలీనమైన గంధంవారిగూడెం, కతాల్‌గూడలోని అర్బన్ కాలనీల్లో కొన్ని ఇళ్లకు తాగు నీరందక స్థానికులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఏళ్లుగా ఈ సమస్య ఉన్నా సంబంధిత సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

గంధంవారిగూడెంలో దాదాపు 50 ఇళ్లకు..

నల్లగొండ పట్టణంలోని 9వ వార్డు గంధంవారిగూడెంలో దాదాపు 50 ఇళ్ల వరకు కృష్ణా జలాలు అందడంలేదు. నీరు సక్రమంగా రాకపోవడంతో ఇంటి బయట పైప్‌లైన్ కనెక్షన్ కట్ చేసి నీటిని పట్టుకుంటున్నామని మరికొందరు చెబుతున్నారు. ఒకేసారి గ్రామంలోని అన్ని ఇళ్లకు నీరు వెళ్లే అవకాశం లేకుంటే గేట్ వాల్వ్ అమర్చి రెండు విభాగాలుగా తాగు నీటిని సరఫరా చేసే అవకాశాన్ని పరిశీలించవచ్చు. ఇవేమీ చేయకపోవడంతో పై భాగంలో ఉన్న 50 ఇళ్లకు చుక్క నీరు రావడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా 11వ వార్డు అర్బన్ కాలనీలో కూడా ఇదే సమస్య ఉంది. ఇక్కడ కొన్ని ఇళ్లకు నీళ్లు వస్తుండగా, మరికొన్ని ఇళ్లకు తాగు నీరు అందడంలేదు. ఒక్కో కుటుంబం రోజుకు ఒక నీటి క్యాన్ కొనుగోలు చేస్తోంది. రోజుకు రూ.15 చొప్పున నెలకు రూ.450 నుంచి రూ. 500 వరకు ఖర్చు అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ తీసుకుని కృష్ణా జలాలను ప్రతిరోజూ ఇంటింటికీ సక్రమంగా సరఫరా చేయాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

చుక్క నీరు కూడా రావడంలేదు



మిషన్ భగీరథ పైప్‌లైన్ వేసి మా ఇంట్లో నల్లా కనెక్షన్ కూడా పెట్టారు. మా ఇంట్లో ఉన్న నల్లా ద్వారా చుక్క నీరు రాక కనెక్షన్ ఊడబీకి వేశాం. ఇంటి బయట పైప్‌కట్ చేసినా నీరు అందడంలేదు. ఆటో వస్తే తాగు నీటిని కొనుక్కుని తాగుతున్నాం. గ్రామంలో బోర్ నీరు మాత్రం పుష్కలంగా వస్తోంది. కృష్ణా జలాలే రావడం లేదు.

– లింగమ్మ, అక్కలాయిగూడెం

ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం



మా ఇంట్లో నల్లా కనెక్షన్ ఉన్నా తాగు నీరు చుక్క కూడా రావడం లేదు. ప్రతిరోజు రూ. 15 పెట్టి ఆటో వస్తే నీటిని కొనుక్కుంటున్నాం. తాగు నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు చొరవ తీసుకుని ప్రతిరోజూ సక్రమంగా తాగు నీరు వచ్చేలా చేసి మా సమస్య పరిష్కరించాలి.

–సంపంగి గోవిందమ్మ, అర్బన్‌కాలనీ

నీరు రాని కాలనీలను పరిశీలిస్తాం

తాగు నీరు రావడం లేదనే విషయం మా దృష్టికి ఎవరూ తీసుకురాలేదు. నీరు రానీ కాలనీలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటాం. తాగు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు. అన్ని కాలనీలకు నీర సరఫరా చేస్తాం.

–దిలీప్ భార్గవ్, మున్సిపల్ ఏఈ

తాగునీటి కష్టాలు రాకుండా చూడండి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

మర్రిగూడ : ప్రసుత వేసవికాలంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చినముసయ్య అధికారులకు సూచించారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలు శాఖల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏఓ సాహస్, ఎస్‌ఐ కృష్ణారెడ్డి, వెంకట్‌తోపాటు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న తహసీల్దారు రాములు

గట్టుప్పల్ : మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మందికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను గట్టుప్పల్ మండల కేంద్రంలో తహసీల్దారు రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, ఉపాధ్యక్షులు రావుల రమేష్, కంచుకంట్ల సంపత్, సామల యాదయ్య, నామని బుచ్చయ్య, చెరుపల్లి ఆంజనేయులు, బాల్‌రెడ్డి, శ్రీరాములు, శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మర్రిగూడ మండలంలో..

మర్రిగూడ : మండల వ్యాప్తంగా 47మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ బక్క శ్రీనివాస్ తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మహిళలకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు

మర్రిగూడ : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 2024–25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ ఉప మిషన్ పథకంలో భాగంగా 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందించనున్నట్లు ఏఓ సాహస్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రూ.4.41 లక్షలతో 25 యూనిట్లను మండల పరిధిలోని మహిళా రైతులకు రాయితీపై అందిస్తామన్నారు. బ్యాటరీ స్ప్రేయర్లు 7, తైవాన్ స్ప్రేయర్లు 7, రోటో మీటర్లు 5, ట్రాక్టర్ సంబంధిత పనిముట్లు 5, సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్ ఒకటి ఉన్నాయని వివరించారు. రాయితీని పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదై ఉండాలన్నారు. అర్హులైన మహిళా రైతులు ఈ నెల 28లోపు దరఖాస్తు ఫారం, భూమి పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్, రెండు పాస్ ఫొటోలు, ట్రాక్టర్ ఆర్‌సీ పత్రాలతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

శాలిగౌరారం: వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సౌమ్యశృతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 వరకు మహిళా రైతులు తమ దరఖాస్తులను మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

కనగల్: మండల పరిధిలోని జి ఎడవల్లి గ్రామ ఐకేపీ సెంటర్, శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం, మైసమ్మ ఆలయాల వద్ద రాత్రివేళ విద్యుత్ సౌకర్యం లేక రైతులు, భక్తులు ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంగళవారం ఏర్పాటు చేయించారు. ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్నాటి గిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొరివి శంకర్, గౌని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కట్టంగూర్ : మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన మేడ శివకుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం శివకుమార్ కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. శివకుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఊట్కూరి ఏడుకొండలు, నూక సైదులు యాదవ్, మేకల రమేష్, గుండాల మల్లేష్, రేకల రాజు, చెవుగోని సాయిలు, ముక్కెర నాగరాజు ఉన్నారు.

పాఠశాలలో పోషణ్ మేళా

గట్టుప్పల్ : చండూరు మండలం బోడంగిపర్తి మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే పాఠశాలలో ఆశీర్వాద స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా పోషణ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఆరోగ్య స్టాల్స్ ఏర్పాటు చేసి మహిళలకు, కౌమార బాలికలకు అయోడిన్ ఉపయోగాలు, పోషకాహారంపై ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న ఉగ్గిడి శ్రీనివాస్

నకిరేకల్ : పేపర్ లీకేజీ విషయంలో తమపై కొన్ని యూట్యూబ్ చానల్స్, ఒక టీవీ చానల్ నిరాధార ఆరోపణలు చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజశేఖర్‌కు కాంగ్రెస్ నేత ఉగ్గిడి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఆ వీడియోలను షేర్ చేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట గండమల్ల లక్ష్మీనారాయణ, బొగ్గు శంకర్ ఉన్నారు.

బోరుమోటార్లకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

శాలిగౌరారం: తాగునీటి ఇబ్బందులతో సతమతమవుతున్న మండల కేంద్ర ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. 'సాక్షి' దినపత్రికలో మంగళవారం 'తాగునీటి కష్టాలు తీరేనా!'అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అందులో భాగంగా మండల కేంద్రానికి తాగునీటిని అందించే గ్రామపంచాయతీకి చెందిన ఐదు బోరుమోటార్లలో రెండు బోరుమోటార్లకు మంగళవారం మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. అదేవిధంగా మిషన్ భగీరథ తాగునీటిని కూడా అరగంటపాటూ సరఫరా చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రం ప్రజలు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సమస్య పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి



తిప్పర్తి : నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు



కనగల్: నినాదాలు చేస్తున్న ఆశా వర్కర్లు

కనగల్: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కానుగు లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న ఆశా వర్కర్లను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం కనగల్ ఎక్స్ రోడ్ వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సైదమ్మ, సునీత, సుజాత, కల్పన, శైలజ, స్వప్న, అలివేలు, నవత, అంజమ్మ, సునంద, రాధ, జయలలిత పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల నిరసన

తిప్పర్తి : ఆశా వర్కర్‌లకు ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిరసన కు వెళ్తున్న తమను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మన్నెం భిక్షం, ఆశా వర్కర్‌లు పార్వతమ్మ, పుష్ప, భిక్షమమ్మ, జ్యోతి, రుద్రమ్మ పాల్గొన్నారు.

మర్రిగూడ: నిర్బంధాలతో ఆశా కార్యకర్తల ఉద్యమాన్ని ఆపలేరని సీఐటీయూ మండల నాయకుడు సల్వోజు రామలింగాచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆశాలతో కలిసి నిరసన తెలిపి మాట్లాడారు. ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, పల్లి కౌసల్య, పానుగోటి సునీత, మంజుల, రాణి, పగడాల బాలమణి, పద్మ, సైదాబేగం, దుర్గమ్మ, యాదమ్మ, విజయ పాల్గొన్నారు.

3 నుంచి మగ్గం శిక్షణ

నకిరేకల్ : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా నకిరేకల్‌లోని మూసీ రోడ్డులో ఉన్న సత్యసాయి సేవా సమితి మందిరంలో ఏప్రిల్ 3వ తేదీ నుంచి ఉచితంగా మగ్గం శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆ సేవా సమితి మందిర అధ్యక్షుడు గర్రె శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. మొదటి బ్యాచ్‌లో 45 మందికి శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

తిప్పర్తి : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం తిప్పర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ దివ్యభారతి అవగాహన కల్పించారు. ఎంఈఓ నర్సింహనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

గట్టుప్పల్ : కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తేరట్‌పల్లి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దుర్గయ్య, బ్రహ్మయ్య, నాగులగాని శ్రీను, వర్కాల నరసింహ, ఏలే మారయ్య, వరకాల సుధాకర్, కట్ట గిరి, మండలి శేఖర్, పగిళ్ల శీను పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

నాంపల్లి : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాచేపల్లి నరసింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్‌రెడ్డి, చిరుమామిళ్ల గిరిబాబు, శ్రీశైలం, బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్, భాస్కర్‌నాయక్, కాంతారెడ్డి, హరి, ఈశ్వర్, లక్ష్మయ్య, చందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ లైట్లు మంజూరు

మునుగోడు: జమస్థాన్‌పల్లి గ్రామానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన నిధుల నుంచి 28 వీధి లైట్లను మంజూరు చేశారు. ఆ లైట్లను సోమవారం విద్యుత్ స్తంభాలకు బిగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు జాజుల స్వామిగౌడ్, మాజీ సర్పంచ్ ముంత యాదయ్య, జాజుల శంకర్, భాస్కర్, మారయ్య, పార్వతమ్మ, గణేశ్, వెంకటయ్య, ముదుగుండ్ల నర్సింహ పాల్గొన్నారు.

ఈత చెట్లు దగ్ధం

చిట్యాల: మండలంలోని బోయగుబ్బ గ్రామ శివారులో మంగళవారం ఈత, ఖర్జూర చెట్ల సమీపంలోని గడ్డికి నిప్పంటుంది. దీంతో మంటలు వ్యాప్తించి పదుల సంఖ్యలో ఈత, ఖర్జూర చెట్లు దహనమయ్యాయి. గుర్తించిన స్థానికులు వెంటనే మంటలను ఆర్పివేశారు. భారీ నష్టం వాటిల్లకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



నార్కట్‌పల్లి : ధర్నా చేస్తున్న నాయకులు



కనగల్ : ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

నకిరేకల్ : అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ జమురుద్దీన్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు పైళ్ల లింగయ్య, గింజల లక్ష్మీ, గురుజ స్వరూప, పరమేష్, బొడ్డుపల్లి లక్ష్మీ, నర్సయ్య, సాకుంట్ల నర్సింహ, యానల వెంకట్‌రంగారెడ్డి, జమదగ్ని, బండమీది యల్లయ్య, పన్నాల శశికళ, మర్రి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గంజి మురళీధర్, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, గడగోజు రవీంద్రాచారి, కట్ట బక్కయ్య, జాల రమేష్, ఊట్కూరి యాదయ్య, నంద్యాల రాంరెడ్డి, చిలుముల కృష్ణయ్య, పెంజర్ల కృష్ణ పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

చిట్యాల: ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు, బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు, ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వల నిర్మాణాలను పూర్తిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జిట్ట సరోజ, నాయకులు అర్రూరి శ్రీను, పామనగుళ్ల అచ్చాలు, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, కల్లూరి కుమారస్వామి, నకిరేకంటి రాములు, గుడిసె లక్ష్మీనారాయణ, లడే రాములు, మాదరగోని వెంకన్న, నెల్లికంటి నర్సింహ, ఐతరాజు యాదయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

కనగల్ : పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా సీపీఎం నాయకులు కనగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులకు రేషన్ కార్డులు అందకపోవడం వల్ల పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఆసరా పింఛన్లను రూ.4016కు పెంచాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం కనగల్ మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, మండల కమిటీ సభ్యురాలు సుల్తానా, ఎండీ అక్రమ్, బ్రహ్మానందరెడ్డి, రామలింగమ్మ, కట్ట నర్సింహ, రాములు, సైదులు, వెంకటమ్మ, నర్సమ్మ, పార్వతమ్మ, కృష్ణయ్య లింగయ్య, సాయిలు, వెంకన్న, మారయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నీరు లేక ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు వెంకటేశ్వర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, శ్రవణ్, రవి, ఐలయ్య, సైదులు, రామచంద్రం, భగవత్‌రెడ్డి, నాగరాజు, శ్రీను, లింగారెడ్డి, భిక్షం, గోపాల్, సాత్విక్, శంకర్, సత్యనారాయణ, యాదయ్య, చారి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మునుగోడు: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ సీపీఎం నాయకులు సోమవారం తహసీల్దార్ నరేందర్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం, మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, నాయకులు మిర్యాల భరత్‌కుమార్, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, పగడాల కాంతయ్య, లింగస్వామి, వంటెపాక రమేష్, ఎర్ర సుధాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వీపీఓ సేవలను వినియోగించుకోవాలి

- ఎస్పీ శరత్ చంద్ర పవార్



మాట్లాడుతున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

రామగిరి (నల్లగొండ) : ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి వీపీఓ(విలేజ్ పోలీస్ ఆఫీసర్) సేవలు వినియోగించుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగవారం నల్లగొండ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు ఏర్పడి నేర నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లోకి కొత్తగా వచ్చే అనుమానితుల సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించవచ్చని అన్నారు. సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గానీ మీసేజ్‌ల ద్వారా గానీ సమాచారం అడిగితే అందించకూడదని సూచించారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా గ్రామంలో గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

డెస్క్ బెంచీలు అందజేత



డెస్క్ బెంచీలు అందిస్తున్న క్లబ్ సభ్యులు

మునుగోడు: మండలంలోని పులిపలుపుల ప్రాథమికోన్నత విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు రూ.25వేల విలువ గల డెస్క్ బెంచీలను నల్లగొండ లయన్స్ క్లబ్ గోల్డ్ సభ్యులు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు సుంకరి భిక్షంగౌడ్, లయన్స్ క్లబ్ గోల్డ్ రీజనల్ మేనేజర్ ప్రదీప్, అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, విజయ్, రవి, ఉమ, హెచ్‌ఎం కళావతి, పీఆర్‌టీయూ అధ్యక్షుడు యూసుఫ్‌పాష పాఠశాల ఉపాధ్యాయులు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

4న శ్రీరామ నవమి కల్యాణోత్సవం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని బ్రహ్మంగారి గుట్టపై వెలిసిన త్రికూట ఆలయాల్లో ఒకటైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఏప్రిల్ 4వ తేదీన జరిగే శ్రీరామనవమి కల్యాణ మహోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు కుప్పాల శ్రీనివాసు మాట్లాడుతూ కె.వి.రఘునందన శర్మ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన కార్యదర్శి చింత హరిప్రసాద్, కోశాధికారి పులిపాటి దయాకర్, పరమాత్మ, పాలకూరి నటరాజ్ అట్లే, పెండోటు సోము, దాసోజు యాదగిరి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు